వార్తాలోకం
తెలుగు దినపత్రిక

## వెలుగు గ్రామ సహాయకులకు కూటమి ప్రభుత్వం స్మార్ట్ ఫోన్స్ పంపిణీ... నూతన టెక్నాలజీతో మహిళలలకు మెరుగైన సేవలు






**కుక్కునూరు వార్తలోకం న్యూస్ :ఏప్రిల్ 22**

మండల కేంద్రంలో స్థానిక వెలుగు కార్యాలయంలో గ్రామ సహాయకులకు ( వి వో ఏ ) స్థానిక కూటమి నాయకులు ఆధ్వర్యంలో బుధవారం నాడు స్మార్ట్ ఫోన్స్ పంపిణి చేసారు.కూటమి ప్రభుత్వం ఆంధ్రప్రదేశ్‌లో మహిళా సాధికారతకు అత్యంత ప్రాధాన్యత ఇస్తూ, గ్రామీణ పేదరిక నిర్మూలన సంస్థ (సెర్ప్ ) ఆధ్వర్యంలో గ్రామ సంఘాల సహాయకులకు (వి వో ఏ ) 5జీ స్మార్ట్‌ఫోన్‌లను పంపిణీ కార్యక్రమం నిర్వహిస్తుంది. అందులో భాగంగా స్థానిక వెలుగు కార్యాలయంలో కూటమి నాయకుల ఆధ్వర్యంలో వెలుగు గ్రామ సహాయకులకు స్మార్ట్ ఫోన్ అత్యధిక టెక్నాలజీ కలిగిన 5జి ఫోన్ లను వారికి అందజేశారు. ఈ సందర్భంగా తెలుగు దేశం మండల అధ్యక్షులు నాగు మాట్లాడుతూ మారుతున్న కాలానికి అనుగుణంగా సాంకేతికతను (టెక్నాలజీ ) అందిపుచ్చుకోవడం, గ్రామాల్లో ప్రభుత్వ సేవలను, సంక్షేమ కార్యక్రమాలను వేగంగా ప్రజలకు చేరవేయడం, వి వో ఏ ల పనితీరును డిజిటలైజ్ చేయడం ఈ పంపిణీ లక్ష్యం అని నూతన సాంకేతికత అలానే మహిళా సంక్షేమం కోసం ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు వారి అభివృద్ధి కోసం ముందుంటారని తెలిపారు. అలానే ప్రభుత్వం అందించే సమాచారం ఎప్పటికప్పుడు గ్రామాలలో మహిళలకు చేరవేస్తూ కూటమి ప్రభుత్వానికి, వెలుగు మహిళలకు మెరుగైన సేవలు అందించాలని ఈ సందర్భంగా కోరారు. ఈ కార్యక్రమం లో ఏపీఎం భానుమతి టీడీపీ అధ్యక్షులు ములిశెట్టి నాగేశ్వరావు, జనసేన అధ్యక్షులు ములిశెట్టి యుగంధర్,బీజేపీ అధ్యక్షులు కె వి ఎన్ దొర టీడీపీ సీనియర్ నాయకులు కోటగిరి, మాజీ సర్పంచ్ పిచ్చుక రాజు,చుంచు, పులి శ్రీను,రమణరాజు నరుకుల్లా శసత్యనారాయణ జనసేన ఉపాధ్యక్షులు మంత్రి గోపాల కృష్ణ, జిల్లా పరిషత్ హై స్కూల్ చైర్మన్ గంధం నాగరాజు, జగదీశ్ తదితరులు పాల్గొన్నారు

## హెల్మెట్ వాడకం -- రోడ్డు ప్రమాదాల నివారణలో కీలకం : అవగాహన కల్పించిన ఎస్ ఐ రాజా రెడ్డి

**కుక్కునూరు వార్తలోకం న్యూస్ :ఏప్రిల్ 22**

ఏలూరు జిల్లా ఎస్ పి ఆదేశాల మేరకు, కుక్కునూరు పోలీసులు రోడ్డు ప్రమాదాల నివారణకు హెల్మెట్ ధరించడం ఎంత ముఖ్యమో తెలియజేస్తూ ఎస్ ఐ రాజా రెడ్డి ద్వి చక్ర వాహన దారులకు అవగాహన కల్పించి రోడ్డు ప్రమాదలకు గురికాకుండా కుటుంబానికి భరోసాగాఉండాలని రక్షణగా ఉండాలని తెలియజేశారు.

-ద్విచక్రవాహనదారులు తప్పనిసరిగా హెల్మెట్ ధరించడం ద్వారా ప్రాణాలను కాపాడుకోవచ్చు.

- ప్రమాదాల సమయంలో తీవ్ర గాయాలను నివారించవచ్చు.

-ట్రాఫిక్ నిబంధనలు పాటించడం ప్రతి ఒక్కరి బాధ్యత.

ఈ అవగాహన కార్యక్రమం ద్వారా ప్రజల్లో భద్రతాభావం పెంపొందించడం, రోడ్డు ప్రమాదాలను



తగ్గించడం, ప్రాణాలను రక్షించడం ప్రధాన లక్ష్యంగా పెట్టుకున్నారు.

"మీ ప్రాణం మీ చేతిలోనే ఉంది -- హెల్మెట్ ధరించండి, సురక్షితంగా ప్రయాణించండి" అన్న నినాదంతో, కుక్కునూరు పోలీసులు ప్రజలలో భద్రతా సంస్కృతిని పెంపొందిస్తున్నారు....

## ఒంటిమిట్ట సిఐని ఘనంగా సత్కరించిన టిడిపి నేతలు



**ఒంటిమిట్ట, జనసముద్రం న్యూస్, ఏప్రిల్ 22:**

ఒంటిమిట్ట సిఐగా బాధ్యతలు చేపట్టిన పి వెంకటేశ్వర్లు నుఒంటిమిట్టమండలటిడిపినేతలు .బుధవారంమర్యాద పూర్వకంగా కలిసి ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో ఒంటిమిట్ట మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు గజ్జల నరసింహారెడ్డి ఎలక్ట్రికల్ కాంట్రాక్టర్ ఎస్.వి.రమణ టిడిపి నాయకులు బుడ్డ రమణ క్లస్టర్ ఇంచార్జి తుమ్మలకుంట ఈశ్వరయ్య ఉన్నారు

## పాఠశాలలో మౌలిక వసతుల కల్పనకు కృషి చేస్తా:-సర్పంచ్ రవి







**జనసముద్రం న్యూస్ ఏప్రిల్ 22: డిండి :-**

నల్లగొండ జిల్లా గుండ్లపల్లి డిండి మండల కేంద్రంలోని మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో బుధవారం నిర్వహించిన 5 వ తరగతి విద్యార్థులకు ఫేర్వెల్ సెలబ్రేషన్ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా సర్పంచ్ నల్లగంతుల రవి పాల్గొన్నారు.

ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి సర్పంచ్ మాట్లాడుతూ ఐదు సంవత్సరాలుప్రాథమికపాఠశాలలో విద్యను అభ్యసించిన విద్యార్థులు,ఆరవతరగతికిస్థానికపాఠశాలల్లో అడ్మిషన్స్ పొందాలని,ప్రభుత్వపాఠశాలలను ప్రోత్సహించాలని ఆయనఅన్నారు.ప్రాథమిక పాఠశాలలో మౌలిక వసతుల కల్పనకు తన వంతు కృషి చేస్తానని ఆయన అన్నారు.ప్రాథమిక పాఠశాలలో 205 మంది విద్యార్థులతోకలకలలాడుతుందని, ప్రధానోపాధ్యాయులు మరియుఉపాధ్యాయ బృందం చక్కగా పనిచేస్తున్నందుకు విద్యార్థుల సంఖ్య పెరుగుతుందని ఆయన అన్నారు.ఈ కార్యక్రమంలో పాఠశాల విద్యార్థులు నృత్య ప్రదర్శన గావించారు.ఈ సందర్భంలో 5 వ తరగతి విద్యార్థులకు వీడ్కోలు పలికారు.ఈ కార్యక్రమంలో కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు గీతాంజలి రెడ్డి,హై స్కూల్ సీనియర్ ఉపాధ్యాయులు తిరుపతయ్య ,రిటైర్డ్ టీచర్ వంగాల శేఖర్ రెడ్డి,పాఠశాల ప్రధానోపాధ్యాయులు రామారావు,ఉపాధ్యాయబృందము,విద్యార్థుల తల్లిదండ్రులు,విద్యార్థులు పాల్గొన్నారు.

## ఒంటిమిట్ట దళిత యువకుడి దాడి చేసిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలి-ఎస్ సి సంఘాల నేతల డిమాండ్

**ఒంటిమిట్ట, జనసముద్రం న్యూస్, ఏప్రిల్ 23:**

ఒంటిమిట్ట మండల పరిధిలోని ఒంటిమిట్ట హరిజనవాడ గ్రామానికి చెందిన ఈరి అశ్వర్ధన్ అనే దళిత యువకుని పై దారుణంగా అగ్రవర్ణ కులాలకు చెందిన ఎనిమిది మంది యువకులు ఒంటిమిట్ట హరిత హోటల్ దగ్గర నోటిలో గుడ్డలు కుక్కి ఎదపై కూర్చుని ముఖంపై పిడుగులతో తీవ్రంగా దాడి చేయడం జరిగింది. ఈ సంఘటన తెలుసుకుని కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ఎస్సీ సెల్ కన్వీనర్ నల్ల కదిరిగాళ్ల శాంతయ్య, మాల మహానాడు రాష్ట్ర ఉపాధ్యక్షులు లింగం సంజీవ్, మాల మహానాడు రాయలసీమ రీజనల్ ఉపాధ్యక్షులు కొమ్మ ఎల్లయ్య, జోరోపల్లి భాస్కరయ్య, అంబేద్కర్ సేవా సమితి రాష్ట్ర అధ్యక్షులు పోలం రెడ్డి మల్లికార్జున, రాష్ట్ర ఉపాధ్యక్షులు కాకి చంద్రమోహన్, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ముత్యాల గాజులు శ్రీను ,కాంగ్రెస్ పార్టీ



పుల్లంపేట మండల అధ్యక్షులు సిగమాల రమేష్ రైల్వే కోడూరు నియోజవర్గ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు కాసల బాలమురళీకృష్ణ, పుల్లంపేట మండల యూత్ కాంగ్రెస్ నాయకులు సిగమాల రవి, ఒంటిమిట్ట పట్టణ సిఐ ను బుధవారం కలిసి దాడి చేసిన వ్యక్తులపై ఎఫ్ ఐ ఆర్ నమోదు చేసి కఠిన చర్యలు తీసుకోవాలని కోరారు.

దాడి చేసినటువంటి ఎనిమిది మందిపై ఇంతవరకు పోలీసులు యాక్షన్ తీసుకోకపోవడం అనేది వివరించారు, నోటిలో గుడ్డలు కుక్కి ఇంత తీవ్రంగా గాయపరిచిన వారు ఎంతటి వారైనా చట్టముందు అందరి సమానమని గ్రహించి , బాబా సాహెబ్ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ రచించిన రాజ్యాంగం లోని హక్కులు అందరికి సమానమని ఇటువంటి దాడులు చేసిన వారిని ఎంతటి వారైనా ఉపేక్షించకుండా బాధితుడికి న్యాయం చేయాలని కోరారు. అనంతరం దాడికి గురైన బాధితుడు నివాసానికి వెళ్లి పరామర్శించి, ఆరోగ్య పరిస్థితి తెలుసుకుని వారి కుటుంబ సభ్యులకు ఓదార్చారు.

## హైకోర్టు తీర్పు తెలంగాణ రైతుల విజయం రాష్ట్ర సర్పంచుల సంఘం ప్రధాన కార్యదర్శి తగుల కొండల్ యాదవ్

**వెల్దండ,ఏప్రిల్,23(జనసముద్రం న్యూస్)**

కాళేశ్వరం ప్రాజెక్టుపై కాంగ్రెస్ ప్రభుత్వం నియమించిన జస్టిస్ పి.సి. ఘోష్ కమిషన్ నివేదికపై హైకోర్టు స్టే విధించడం పట్ల తెలంగాణ రాష్ట్ర సర్పంచుల సంఘం ప్రధాన కార్యదర్శి తన సంతోషాన్ని వ్యక్తం చేశారు. ఈ తీర్పు కేవలం కేసీఆర్, హరీష్ రావులకు మాత్రమే కాదని, తెలంగాణ కోటి ఎకరాల మాగాణి కలను నిజం చేసిన రైతులకు దక్కిన గొప్ప విజయమని ఆయన అభివర్ణించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, అధికారంలోకి వచ్చిన నాటి నుండి కాంగ్రెస్ ప్రభుత్వం అభివృద్ధిని పక్కన పెట్టి, కేవలం రాజకీయ కక్షసాధింపు చర్యలకే ప్రాధాన్యత ఇస్తోందని విమర్శించారు. నిబంధనలకు విరుద్ధంగా, కనీసం వివరణ కోరకుండానే



నోటీసులు ఇవ్వడం, విచారణ పూర్తికాకముందే నివేదికను లీక్ చేయడం వంటి చర్యల ద్వారా గత ప్రభుత్వంపై బురద చల్లాలని చూశారని మండిపడ్డారు. నేటి హైకోర్టు తీర్పుతో ప్రభుత్వం తన కుట్రపూరిత వైఖరిని మార్చుకోవాలని హితవు పలికారు,కాళేశ్వరం ప్రాజెక్టు వల్ల తెలంగాణలో ఎడారి లాంటి ప్రాంతాలు కూడా పచ్చని పొలాలుగా మారాయని అన్నారు. ఆ ప్రాజెక్టును నిర్వీర్యం చేయాలని చూస్తున్న వారికి న్యాయస్థానం సరైన గుణపాఠం చెప్పిందని ఆయన పేర్కొన్నారు. ప్రాజెక్టులపై ఆరోపణలు మానుకుని, ఇప్పటికే సిద్ధంగా ఉన్న నీటిని రైతులకు అందించేలా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు,సుదీర్ఘ వాదనల తర్వాత హైకోర్టు ఇచ్చిన ఈ ఆదేశాలు ప్రజల నమ్మకాన్ని బలపరిచాయని,ధర్మమే గెలిచిందని, తెలంగాణ ప్రయోజనాల కోసం అహర్నిశలు కృషి చేసిన నాయకులకు న్యాయం జరిగిందని ఆయన ఆనందం వ్యక్తం చేశారు. కేసీఆర్ నాయకత్వంలో జరిగిన ప్రాజెక్టుల నిర్మాణం పారదర్శకంగా జరిగిందని చెప్పడానికి ఈ తీర్పే నిదర్శనమని ఆయన స్పష్టం చేశారు.